# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 331 పేజీలు - 6 సోమవారం 21 అక్టోబర్ 2024


## గాజాపై ఇజ్రాయెల్ బాంబుల దాడి..73 మంది మృతి




**తొలి అక్షరం/గాజా:అక్టోబర్ 21 :** గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఆదివారం ఉత్తర గాజాలోని బెయిల్ లాహియాలోని బీరూట్ లో ఇజ్రాయెల్ సైన్యం మిస్సైల్స్ తో విరుచుకుపడింది.ఈ దాడుల్లో 73 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. శనివారం ఓ శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో 33 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆదివారం తెల్లవారుజామున లెబనాన్ క్యాపిటల్ బీరూట్ పై రెండు వైమానిక దాడులు జరిగాయి. దక్షిణ గాజా స్ట్రిప్ లో ఆక్స్ ఫామ్ ఇజ్రాకెట్ దాడిలో ఖాన్ యూనిస్ సమీపంలో నలుగురు ఇంజనీర్లు , కార్మికులు చనిపోయారు.



## వారంతా తెలంగాణ అంబాసిడర్లు:
# సిఎం రేవంత్‌రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21:**ఐఎస్‌బీలో ఉన్న వారంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌ను 600 మిలియన్ సిటీగా మార్చేందుకు మీ అందరి సహకారం కావాలని సిఎం అన్నారు. ఆదివారం ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ)లో నిర్వహించిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు."తెలంగాణను ఇతర రాష్ట్రాలతో పోల్చను. న్యూయార్క్, లండన్, పారిస్‌తో పోల్చాలనుకుంటాను. మీరంతా తెలంగాణలో 2, 3 ఏళ్లు పనిచేయాలి. జీవితంలో రిస్క్ లేకుండా గొప్ప విజయాలు సాధించలేమని, త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులం కాలేం. మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలి. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్‌సింగ్, పీవీ నరసింహారావు సహా ఎంతోమంది నాయకులు మనందరికీ ఆదర్శం. నాయకత్వ లక్షణాలను వారి నుంచే నేర్చుకున్నాను. నాయకులు డబ్బు, సమయం, వ్యక్తిగత జీవితం.. ఇలా అన్నీ త్యాగం చేయాలి. సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలి" అని సిఎం రేవంత్ చెప్పారు.



# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు..

## ● అభ్యర్థుల తొలిజాబితా విడుదల చేసిన బీజేపీ

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21:**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ ఇవాళ విడుదల చేసింది. ఈ జాబితాలో 99 మంది అభ్యర్థుల పేర్లు ఉన్నాయి. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నాగ్‌పూర్ సౌత్ వెస్ట్ విధానసభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు.సంజయ్ ముకంద్ కేల్కర్ థానే అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. డోంబివాలి నుంచి అభ్యర్థిగా రవీంద్ర దత్తాత్రేయ చవాన్ ఎంపికయ్యారు. గోరేగావ్ అభ్యర్థిగా విద్యా జైప్రకాష్ ఠాకూర్ ఎంపిక య్యారు. నితీష్ నారాయణ్ రాణే కంకావలి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. కరద్ సౌత్ నుంచి ఛత్రపతి శివేంద్ర రాజే భోసలేకు టికెట్ ఇచ్చారు.దేవేంద్ర ఫడ్నవీస్ గత మూడు సార్లు అంటే 2009, 2014, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో నాగ్‌పూర్ సౌత్ వెస్ట్ స్థానం నుంచి గెలుస్తూ వస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్‌కులే కమతి నుంచి పోటీ చేయనున్నారు.ఈ జాబితాలో మహిళల పేర్లను బీజేపీ హైలెట్ చేయడం గమనార్హం. జింటూరు అసెంబ్లీ స్థానం నుంచి మేఘనా బోర్డికర్‌కు పార్టీ టిక్కెట్ ఇచ్చిం ది. నాసిక్ వెస్ట్ నుంచి సీమతై మహేశ్ గిరేకు టికెట్ ఇచ్చారు. నవంబర్ 20న మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల్లో బీజేపీ 155, శివసేన 78, ఎన్సీపీ 55 స్థానాల్లో పోటీ చేయవచ్చని చెబుతున్నారు. రాష్ట్రంలో సామాజిక, కుల సమీకరణాలను కొనసాగించడానికి మహాయుతి కూటమి మిత్రులను కూడా తీసుకోవాలని యోచిస్తోం ది. 2019 ఎన్నికల్లో బీజేపీ 164 సీట్లు గెలుచుకోగా.. అప్పటి అవిభక్త శివసేన 124 సీట్లు గెలుచుకుంది. మహారాష్ట్రలో నామినేషన్లు అక్టోబర్ 22 న ప్రారం భమై.. అక్టోబర్ 29న ముగియనుంది. నామి నేషన్ ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 4, ఓటిం గ్ తేదీ నవంబర్ 20. ఫలితాల తేదీ నవంబర్ 23.



## మంత్రి తుమ్మల ప్రకటనపై రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్
# శ్రేణుల ఆందోళన

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21:** రైతు భరోసాపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన ప్రకటనతో బిఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాలలో ఆందోళనలు చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గులాబీ శ్రేణులు, రైతులు నిరసన చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం పర్దిపూర్ గ్రామంలో డప్పు చప్పుళ్లతో కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ శవయాత్రను ఊరేగింపుగా నిర్వహించారు. ఆర్మూర్ మండలం మాణిక్ బండారు చౌరస్తాలో ఖరీఫ్ పంటకు రైతు భరోస ఇవ్వటం లేదని నిరసనగా ఆర్మూర్-నిజామాబాద్ రహదారిపై రైతుల రాస్తారోకో చేశారు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ ధర్నాలో బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని దుద్దెడ వద్ద రాజీవ్

వివరాలు 2లో

## అండర్ వరల్డ్ ముంబయిలా ఢిల్లీ పరిస్థితి మారింది : ఢిల్లీ సీఎం అతిశీ




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21 :** దేశ రాజధాని ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో సీఆర్పీఎఫ్ పాఠశాల వెలుపల పేలుడు కలకలం సృష్టిస్తోంది. ఈ ఘటన పై ఢిల్లీ సీఎం అతిశీ స్పందించారు.కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ తీవ్ర విమర్శలు చేశారు. దేశ రాజధాని నగరంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర

వివరాలు 2లో

## నేటి నుంచి తెలంగాణలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు..

### ● నిర్వహణకు సర్వం సిద్ధం




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21:** తెలంగాణ గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. రేపటి నుంచి (అక్టోబర్21) 27వ తేదీ వరకూ జరిగే మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది.ఈ పరీక్షలను 31,382 మంది అభ్యర్థులు రాయనున్నారు. రేపు మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు 46 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయి.గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారుల ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో 46 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నట్లు టీఎస్‌పీఎస్సీ అధికారులు వెల్లడించారు. 2011 సంవత్సరం తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కోసం తెలంగాణ ప్రభుత్వం బయోమెట్రిక్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించింది. పరీక్ష కేంద్రాలు, పరిస ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనుంది. హైరరాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ కేంద్రాల్లో ఐపీఎస్ అధికారాలకు బాధ్యతలు అప్పగించింది. పరీక్షా కేంద్రాల వద్ద గూమికూడవద్దంటూ పోలీసులు సూచనలు జారీ చేశారు.

# పేదలపై సీఎం రేవంత్‌ది కపట ప్రేమ: హరీష్‌రావు






**తొలి అక్షరం/సిద్దిపేట జిల్లా:అక్టోబర్ 21 :** మల్లన్న, కొండపోచమ్మ సాగర్ బాధితులపై ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కపట ప్రేమ చూపిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు.గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హరీష్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు.మల్లన్న సాగర్ , కొండపోచమ్మ నిర్వాసితులకు పాత ఇళ్లకు రూ. 694 కోట్లు, ఇంటి యజమానికి ఉపాధి కింద రూ. 7 లక్షల 50వేలను బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చామని గుర్తు,చేశారు. అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇచ్చామని స్పష్టంచేశారు. పెళ్లికాని పిల్లలకు 250 గజాల ఖాళీ స్థలం, రూ 5 లక్షలు ఇచ్చామని గుర్తుచేశారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లను గజ్వేల్ పట్టణ నడిబొడ్డున ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హైదరాబాద్‌లో మూసీ దగ్గర ఉన్న ఇళ్లను కూల్చివేసిందని అన్నారు. ఆ బాధితులకు మాజీ సీఎం కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను రేవంత్ రెడ్డి ఇప్పుడు పేదలకు పంచి గొప్పలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఎలాగైతే భూ నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కట్టి ఇచ్చినట్లుగా రేవంత్ రెడ్డి కూడా కట్టి ఇవ్వాలని హరీష్‌రావు కోరారు.మూసీ బాధితులకు గచ్చిబౌలిలో 250 గజాల ఇల్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్‌లో బాధితులకు కేసీఆర్ అన్యాయం చేసిందా లేక మూసీలో రేవంత్ అన్యాయం చేస్తుండా? అని అడిగారు. కేసీఆర్ ప్రభుత్వంలో 675 ఎకరాల్లో భారత దేశంలో నెంబర్ వన్ ఆర్ అండ్ ఆర్ కాలనీని తమ ప్రభుత్వంలో నిర్మించి ఇచ్చామని అన్నారు. పేదల కోసం కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టి ఇస్తే.. ఇప్పుడు మూసీ బాధితులకు ఇచ్చి రేవంత్ డబ్బా కొట్టు కుంటున్నారని విమర్శించారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు డబల్ బెడ్రూమ్ ఇళ్లు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని హరీష్‌రావు మండిపడ్డారు.గజ్వేల్‌లో 3414 డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టి ఇచ్చినట్లు తెలిపారు. గచ్చిబౌలిలో 470 ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ భూమిలో మూసీ బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను రేవంత్‌రెడ్డి కట్టి ఇవ్వాలని కోరారు. 8 వేల మంది బాధితులకు 250 గజాల ఇంటి స్థలాలు ఇచ్చి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇచ్చామని వివరించారు. తాము 30 లక్షల ఇళు కట్టి ఇచ్చామని.. మూసీ బాధితులకు రేవంత్ రెడ్డి ఏం ఇచ్చారని ప్రశ్నించారు. ముంపు గ్రామాల బాధితులకు రూ. 2 వేల కోట్లు కేసీఆర్ ఖర్చు పెట్టారని గుర్తు,చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి ఏడాది అయిన మల్లన్న సాగర్ నిర్వాసితులకు రూపాయి అయిన ఇచ్చారా అని నిలదీశారు. రేవంత్‌వి సొల్లు వాగుడు , అబద్ధాలు , గ్లోబల్స్ ప్రచారమేనని హరీష్‌రావు ఎద్దేవా చేశారు.తమ ప్రభుత్వంలో తునికి బొల్లారంలో 400 ఎకరాల్లో భూ నిర్వాసితుల కోసం ఇండస్ట్రీయల్ పార్క్ కట్టామని


వివరాలు 2లో

## మహారాష్ట్ర ఎన్నికలపై కాంగ్రెస్ బిగ్ ప్లాన్.. కొత్త స్ట్రాటజీ రెడీ



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21:**మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని ఏఐసీసీ అబ్జర్వర్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కలు వెల్లడించారు.ఆదివారం ముంబైలో మహారాష్ట్ర కీలక నేతలతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కలు మాట్లాడుతూ కాంగ్రెస్ పై పబ్లిక్‌లో పాజిటివ్ వేవ్ ఉన్నదని, బీజేపీకి చెక్ పెట్టాలంటే, మిత్రపక్షాలకు సీట్లు తక్కువ ఇస్తేనే బెటర్ అంటూ ప్రతిపాదించారు. ఏఐసీసీకీ ఇదే వివరిద్దామన్నారు. కాశ్మీర్, హర్యానా పోలింగ్ తీరును పరిగణలోకి తీసుకుంటే, కాంగ్రెస్ మైలేజ్ స్పష్టమవుతుందన్నారు. ఈ మేరకు మిత్ర పార్టీలను కన్విన్స్ చేద్దామని పిలుపు ఇచ్చారు. నేతలంతా తమ అభిప్రాయాలను వెల్లడించాలని కోరారు. ఇదిలా ఉండగా, నవంబర్ లో జరగనున్న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తున్నది. కొత్త స్ట్రాటజీతో ఎన్నికల్లోకి వెళ్లాలని ఫిక్స్ అయింది. మహారాష్ట్రలో అధికారంలో ఉన్న శివసేన(షిండే) బీజేపీ కూటమిని ఓడించాలని నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్ర ఇన్‌చార్జ్ రమేష్? చెన్నితాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్,భుపేష్ బఘేల్, చరణ్ జిత్ చన్నీ లతో పాటు మాజీ ఉప ముఖ్యమంత్రులు టీ యస్.సింగ్ దేవ్, పరమేశ్వరన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పంతాలకు పోకుండా జీవో 29 ఉప సంహరించుకోవాలి



2లో

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సీతక్క





**తొలి అక్షరం/ములుగు ప్రతినిధి, అక్టోబర్ 21 :** సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం లోని బయ్యక్క పేట బాలుర ఆశ్రమ పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల కు వండుతున్న వంట గది నీ పరిశీలించిన రాష్ట్ర మంత్రి సీతక్క విద్యార్థుల తో కాసేపు వాలి బాల్ ఆడి వారితో కాసేపు ముచ్చటించారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది అని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి మీ తల్లీ తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కష్ట పడి చదువుతే మంచి భవిష్యత్ ఉంటుందని హాస్టల్ లో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని లేదా సంభందిత అధికారుల దృష్టికి తీసుకుపోతే వెంటనే పరిష్కరిస్తామని పిల్లలకు మంచి ఆహారం అందించాలని వంట వండే వాళ్ళు శుభ్రత పాటించాలి ప్రతిదీ జాగ్రత్త పాటించి తీరాలి అని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాణోత్ రవి చందర్ పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ వరల్డ్ ముంబయిలా ఢిల్లీ పరిస్థితి మారింది : ఢిల్లీ సీఎం అతిశీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం పై ఉన్నా.. పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఢిల్లీలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయనే విషయాన్ని బహిర్గతం చేసింది. శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం ఉంది. కానీ బీజేపీ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఢిల్లీలో అధికారంలో ఉన్న ప్రభుత్వం చేస్తున్న పనులకు అంతరాయం కలిగించడానికి మాత్రం తన సమయాన్నివినియోగిస్తోంది. దీంతో అప్పటి అండర్ వరల్డ్ ముంబయి లా ఢిల్లీ పరిస్థితి మారిందని తెలిపింది అతిశీ. బహిరంగంగానే తూటాలు పేలుతున్నాయి. గ్యాంగ్ స్టర్లు డబ్బు డిమాండ్ చేస్తున్నారు. వీటిని నియంత్రించే సామర్థ్యం బీజేపీకి లేదు అని ట్విట్టర్ వేదిక గా తీవ్ర ఆరోపణలు చేశారు ఢిల్లీ సీఎం అతిశీ. ప్రజలు పొరపాటున బీజేపీకి ప్రభుత్వ బాధ్యతలు అప్పగిస్తే.. ఆసుపత్రులు, విద్యుత్, నీటి సరఫరా వంటి సదుపాయాల్లో ఆటంకం కలిగే అవకాశం ఉందని తెలిపింది అతిశీ.

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. వర్గల్ మండలంలో పరిశ్రమలు రాకుండా కాంగ్రెస్ నేతలు అడ్డు పడుతున్నారని ధ్వజమెత్తారు. ఆ రోజు కోర్టుల్లో ఉండి ప్రాజెక్టలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఇప్పుడేమో రూపాయి ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలు గ్లోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మల్లన్న సాగర్ నిర్వాసితుల్లో మిగిలిన వారికి రేవంత్ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## నాగార్జున సాగర్కు కొనసాగుతున్న వరద.. 18 గేట్లు ఎత్తివేత

**తొలి అక్షరం/నల్లగొండ:అక్టోబర్ 21:** శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలేస్తోంది. నాగార్జున సాగర్కు భారీగా వరద నీరు చేరుకుంటోంది. ఈ నేపథ్యంలో సాగర్ 18 గేట్లను ఎత్తి..దిగువకు 1.14 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టు ఇన్ఫ్లో, ఔట్ ఫ్లో 1.86 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం 311.44 టీఎంసీలు కాగా, పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు. ఇక ఇవాళ సెలవు దినం కావడంతో సాగర్ అందాలను చూసేందుకు పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివెళ్తున్నారు. గేట్లను ఎత్తడంతో.. పాలపొంగులాంటి నీటి దృశ్యాలను పర్యాటకులు తమ కెమెరాల్లో బంధిస్తున్నారు.



# సంగీత ప్రియులకు మీరా సంగీత మండలి వేదికగా నిలుస్తుంది

- యువత వెస్ట్రన్ కల్చర్ వైపు మొగ్గు చూపడం ఆందోళనకరం
- కళలకు ఓరుగల్లు పుట్టినిల్లు
- పూర్వ సంస్కృతి సంప్రదాయా విలువలను కాపాడుతున్న పింగళి వేంకటేశ్వర రావు అందరికీ ఆదర్శం
- వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),అక్టోబర్20:** ఎంతోమంది సంగీత ప్రియులు,సంగీత కళాకారులు, సంగీతాన్ని ఆస్వాదించే సంగీత అభిమానులకు మీరా సంగీత మండలి వేదిక గా నిలుస్తూ వస్తుందని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని ఎబివిపి భవన్ లో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో మీరా సంగీత మండలి నిర్వహించిన మీరా సంగీత ఉత్సవం 2024 కార్యక్రమానికి మీరా సంగీత మండలి వ్యవస్థాపకులు పింగళి వేంకటేశ్వర రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రస్తుతం యువత వెస్ట్రన్ కల్చర్ వైపు మొగ్గు చూపుతుందని నాయిని రాజేందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.కళలకు ఓరుగల్లు పుట్టిన ఇల్లు అని నేడు సంగీత ప్రియులు ఈ వేదికపై ఉండడం పట్ల నాయిని రాజేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పూర్వ సంస్కృతి సంప్రదాయాలను,విలువలను కాపాడుతున్న మీరా సంగీత మండలి వ్యవస్థాపకులు పింగళి వేంకటేశ్వర రావు సంస్థ కీర్తిని పెంచుతున్నారని నాయిని రాజేందర్ రెడ్డి కొనియాడారు.భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని గొప్ప కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ సంస్థకు మరిన్ని విజయాలు సాధించి, మిగిలిన ఎన్నో సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు నాయిని రాజేందర్ రెడ్డి చెప్పారు.భవిష్యత్తు లో మీరా సంగీత మండలి నిర్వహించే కార్యక్రమాలకు తన పూర్తి



సహాయ సహకారాలు అందచేస్తామన్నారు.అనంతరం మీరా సంగీత మండలి వ్యవస్థాపకులు పింగళి వేంకటేశ్వర రావు మాట్లాడుతూ....శాసనసభ్యులుగా ఎన్నిక కావడం అంటే ఆషామాషీ కాదు..ఎమ్మెల్యే అంటేనే అధికారం,దర్పం వేరు.కానీ ఎమ్మెల్యే గా తనదైన పంథాలో కొత్త ఒరవడికి శ్రీకారం చూడుతున్నారు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అని పీవీ రావు కొనియాడారు.గుమ్మడి జనార్ధన్ ఎంతో కష్టపడి ఉన్నత స్థాయి కి ఎదిగారని చెప్పారు.75వ వసంతం పూర్తి చేసుకున్న గుమ్మడి జనార్ధన్ జన్మదిన వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. గుమ్మడి జనార్ధన్ తన గురువు వద్దకు 16 కిలోమీటర్లు నడిచి వెళ్లి చదువుకున్నారని చెప్పారు.ఎండనక వాన అనక



ఎంతో శ్రమించి ఉన్నత స్థాయికి ఎదిగిన గుమ్మడి జనార్ధన్ ను సన్మానించుకోవడం సముచ్చిత మేనని పీవీ రావు అన్నారు.ఈ



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి పీవీ రావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న,భద్రకాళి దేవాలయం పూజారి శేషు,లక్ష్మణ్, బాలాజీ జ్యూవెలరీ ప్రోపరేటర్ వైకుంఠం,గిరిధర్, రాజేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మల ప్రకటనపై రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మహేశ్వరంలో రైతు భరోసా వెంటనే అమలు చేయాలని మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపి, అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం అందజేశారు. సిఎం రేవంత్ దిష్టి బొమ్మ దహనం చేశారు. నల్గొండ జిల్లా చండూర్‌లోని స్థానిక చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. వరంగల్ జిల్లా నర్సంపేట తెలంగాణ తల్లి విగ్రహం వద్ద.. రైతు భరోసా ఎగవేతను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు భరోసా వెంటనే ఇవ్వాలంటూ నిరసనకు దిగారు. హనుమకొండ జిల్లాలో రైతు భరోసా ఎగవేతను నిరసిస్తూ కాజీపేట చౌరస్తాలో ధర్నాకు దిగారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని త్రిపురారం మండల కేంద్రంలో రేవంత్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. దీంతో బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ నాయకులు నిరసన ఆందోళన చేశాఉ.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరసనకు దిగారు.

## పంతాలకు పోకుండా జీవో 29 ఉప సంహరించుకోవాలి

- కేంద్ర మంత్రి బండి సంజయ్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంతాలు, పట్టింపులకు పోకుండా జీవో 29ని ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. ఈ మేరకు ఆయన బహిరంగ లేఖ రాశారు.“ సోమవారం నుంచి పరీక్షలని తెలిసి కూడా ఆందోళనలు కొనసాగిస్తున్నారంటే అర్థం చేసుకోండి. నిరుద్యోగులంతా మీ కుటుంబ సభ్యులుగా భావించి వారి ఆవేదన అర్థం చేసుకోండి. వెంటనే గ్రూప్-1 పరీక్ష రీ షెడ్యూల్ చేయండి. జీవో 29 వల్ల గ్రూప్-1 పరీక్షల్లో 5,003 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు అనర్హులయ్యారు.563 పోస్టులకు 1:50 చొప్పున అభ్యర్థులను ప్రకటించడం అన్యాయం. ఈ మొత్తం పోస్టుల్లో 354 రిజర్వు పోస్టులు. జీవో 29 వల్ల ఓపెన్ కేటగిరిలో అర్హత సాధించిన రిజర్వ్ అభ్యర్థులను సైతం రిజర్వ్ కేటగిరిలో చేర్చడం అన్యాయం. ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యర్థులు 1:50 చొప్పున అర్హత సాధిస్తే.. ఓసీ వర్గాలు 1:65శాతం మేర అర్హత సాధించాయి. జీవో 29 రాజ్యాంగ స్ఫూర్తికి, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకం. గ్రూప్-1 అభ్యర్థులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. పరీక్షలు రీ షెడ్యూల్ చేయకుంటే ఆత్మహత్యే శరణ్యమని వాపోతున్నారు. జీవో 29 వల్ల రాష్ట్రంలో మొత్తం రిజర్వేషన్ల వ్యవస్థనే రద్దు చేయబోతున్నారనే చర్చ మొదలైంది. తక్షణమే జీవో 29 ఉపసంహరించుకోవాలి” అని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

## చెల్లుబాటయ్యే అనుమతులున్న నిర్మాణాలు కూల్చివేయం: హైడ్రా

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21:** రియల్ ఎస్టేట్కు భరోసా కల్పించేలా ఇటీవల సీఎం రేవంత్రెడ్డి ఇచ్చిన ఆదేశాలపై హైడ్రా స్పందించింది. చట్టబద్ధమైన అనుమతులున్న వెంచర్లు భయపడాల్సిన అవసరం లేదని చెప్పింది.“చెరువుల వద్ద అనుమతులున్న నిర్మాణాలు కూల్చివేస్తారని ప్రచారం చేస్తున్నారు. చెల్లుబాటు అయ్యే అనుమతులున్న నిర్మాణాలు కూల్చివేయబోమని సీఎం చెప్పారు. సీఎం రేవంత్రెడ్డి ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంది” అని హైడ్రా స్పష్టం చేసింది.

## ముత్యాలమ్మ గుడిపై దాడిని ఎందుకు ఖండించలేదు?

- సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 21:** గతంలో బీఆర్ఎస్ అవలంబించిన వైఖరే కాంగ్రెస్ అవలంబిస్తుందని, కాంగ్రెస్ రెండు నాల్కల దోరణితో వ్యవహరిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ముత్యాలమ్మ విగ్రహ ధ్వంసం ఘటనపై ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఖండించలేదని, కాంగ్రెస్ పార్టీ రెండు నాల్కల దోరణితో వ్యవహిరిస్తున్నదని విమర్శలు చేశారు. నిన్న జరిగిన లాఠీచార్జి దారుణమని, ఇది మరో వర్గాన్ని బుజ్జగించడం కోసం చేస్తున్న చర్య తప్ప మరోకటి కాదన్నారు. ఏ దేవాలయంలో అయితే అవమానం జరిగిందో.. అదే దేవాలయంలో కార్యకర్తలకు రక్తాభిషేకం చేయించారని మండిపడ్డారు. టెర్రరిస్టులను కూడా అలా కొట్టిన సంఘటనలు చూడలేదని, 60 సంవత్సరాల తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలా దాడులు జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయం మీద దాడి చేసిన వారిని శిక్షించకుండా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై దాడి చేయడమేంటని, నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. అలాగే ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి కాకమ్మ కబుర్లు చెప్పి, ఈ రోజు నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్ చూపించిన వైఖరినే కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తుందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన లొసుగులు, లోటుపాట్లే.. ఈ రోజు కాంగ్రెస్ హయాంలో జరుగుతున్నాయని, బీఆర్ఎస్, కాంగ్రెస్ సేమ్ టు సేమ్ అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకంత పట్టుదల అని, ఉద్యోగాలు భర్తీ చేయాలనే చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగులను పిలిచి మాట్లాడాలని చెప్పారు. ఎన్నికల ముందు అశోక్ నగర్ వెళ్లిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు వెళ్లలేకపోతున్నారని, మీకు ధైర్యం లేకుంటే పోలీసులను వెంటబెట్టుకొని వెళ్లాలని సూచించారు. అలాగే పరీక్షలకు ప్రామాణికం లేకుండా వికీపీడియా చూసి తెలుసుకోవాలని అంటున్నారని, ప్రామాణికం చూపించకుండా రాష్ట్ర ప్రభుత్వం, తెలుగు అకాడమీలు ఏం చేస్తున్నాయని నిలదీశారు. ఇకనైన విద్యార్థులను పిలిచి వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఇక కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు అక్రమ జీవోలు, అక్రమ కూల్చివేతలు, లాఠీ చార్జ్ లు జరుపుతుందని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# సితార్ పండిట్ గుమ్మడి జనార్ధన్ జీవితం
# సంగీత విద్యకే అంకితం

- ఘనంగా సదా సంగీత సరస్వతి సమారాధకులు, స్వర విరించి గుమ్మడి జనార్ధన్ అమృతోత్సవ కార్యక్రమం
- మీరా సంగీత మండలి సమర్పిస్తున్న అభినందన మందారమాల
- మీరా సంగీత మండలి ఆధ్వర్యంలో పండిట్ గుమ్మడి జనార్ధన్ కి ఘన సన్మానం
- ఘనంగా సితార్ పండిట్ గుమ్మడి జనార్ధన్ 75వ జన్మదిన వేడుకలు
- మీరా సంగీత మండలి వ్యవస్థాపక అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్20:** వరంగల్ లోని ప్రభుత్వ విద్యారణ్య సంగీత కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకునిగా గుమ్మడి జనార్ధన్ సంగీత రంగానికి చేసిన సేవలు మరువలేనివి సంగీత కళామతల్లి ఒడిలో ఒదిగిన ఎంతోమంది



విద్యార్థులను సంగీత,కళా రంగానికి అందించిన గుమ్మడి జనార్ధన్ మహనీయులను మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు కొనియాడారు.ఆదివారం హనుమ కొండ బాల సముద్రం లోని ఎబివిపి భవన్ లో సంగీత సరస్వతి సమారాధకులు,స్వరవిరంచి గుమ్మడి జనార్ధన్ అమృతోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పింగళి వేంకటేశ్వర రావు మాట్లాడుతూ...స్వరాలే పావనంగా స్వరాలే జీవనంగా భావించి జీవితాన్ని రాగమయం చేసుకున్నా జనార్ధన్ 1949 అక్టోబర్ 2న గుమ్మడి రాజయ్య- మధురమ్మ పుణ్య దంపతులకు జన్మించడం జరిగిందన్నారు.సంగీత ప్రపంచంలో కొత్త తార ఉదయించారని అన్నారు.బాల్యం,విద్యాభ్యాసం ఆనందంగా గడిపి పాఠశాల విద్య మార్గంలో కొనసాగుతూ 1966 నాటికి హెచ్ఎస్సి పూర్తిచేసుకొని తదనంతరం వారి మిక్కిలి అభిరుచి కలిగిన సంగీత రంగంలోకి కాలు పెట్టి స్వయంకృషితో సంగీత విద్యలో డిప్లోమా పూర్తి చేయడం వారిలోని పట్టుదలకు తార్కాణం అని పీవీ రావు అన్నారు.అదే క్రమంలో అదే పట్టుదలతో సంగీత విద్యానిష్టతో 1978-1984లలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా హిందూస్తానీ సంగీత పట్టభద్రులు కావడం వారి నిష్ఠకు పరాకాష్ట అని అన్నారు.సితార్ పండిట్ గుమ్మడి జనార్ధన్ మార్గం సంగీతం ఆయన ధ్యేయం సంగీతం ఆయన లక్ష్యం సంగీతం అందుకే ఆయన రాగయానం ఆయనని యావద్దేశం అంతా కొనసాగి సంగీత ప్రపంచంలోనే ఆయనకు ఒక ప్రత్యేక స్థానాన్ని ప్రసాదించిందఅని కొనియాడారు.నాటి నుండి నేటి వరకు ఆగని ఆయన రాగయజ్ఞం 1969లో మహాసంగీత విద్వన్మూర్తులు స్వర్గీయ వుల్లి రామచంద్రయ్య సమ్ముఖంలో శాస్త్రీయ కర్ణాటక వూకల్ తో ప్రారంభం కావడం శుభప్రదం అయిందని అన్నారు. అక్కడి నుండి ఆయన ప్రయాణం నేటికి రాగాల దారిలోనే నిరాటంకంగా సాగిపోవడం సంగీత రంగానికే శుభదాయకంగా పరిణమించిందన్నారు. మన్యగురువర్యులు వుల్లి రామచంద్రయ్య శిష్యవాత్సల్యమే ఆయనని వారి గురుత్వంలోనే 1970 ప్రాంతంలో సితార నేర్చుకునే శిష్యునిగా మార్చి ఆయన ఒక మహసితార విద్వాన్సునిగా దేశం గుర్తించే స్థాయిని కల్పించిందని పీవీ రావు అన్నారు.ఆ తర్వాత ఏమాత్రం ఆగకుండా సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు పులస్కర్ ఘరానాకు చెందిన స్వర్గీయ వినయరావు పట్వర్ధన్ శిష్యులైన పండిట్ సిహెచ్. భీమశంకర్ రావు వద్ద హిందూస్తానీ వోకల్,గ్వాలియర్ ఘరానాకు చెందిన



పండిట్ నారాయణరావు శిష్యులైన నాడగౌడ హనుమంతరావు వద్ద అనేకములైన హిందూస్తానీ సంగీతపు మెళుకువలు నేర్చి హిందూస్తానీ రంగంలోనే మణిపూసగా ప్రకాశించారని



పేర్కొన్నారు.ఆ మార్గంలో హైదరాబాద్ కు చెందిన పండిత్ అత్మారామ శర్మ వద్ద కూడా అడ్వాన్స్ లెర్నింగ్ ఆఫ్ సితార్ లో విద్యను అభ్యసించి ఆ విద్యకు మెరుగులు పెట్టుకోవడం ఆయనని మరింత విద్యపారంగతున్ని చేసిందని చెప్పారు. విద్య మానవునికి ఎన్నెన్నో గౌరవాలను అందిస్తుందని ఎన్నెన్నో సన్మానాలను, బిరుదాలను సమకూర్చి పెడుతుంద నడా నికి నిలువెత్తు నిదర్శనం సితార్ పండిట్ గుమ్మడి జనార్ధన్. కరీం నగర్లోని సర్వవైదిక సంస్థాన కులసచివులు సుప్రసిద్ధ సంస్కృత విద్వాం సులు పద్మశ్రీ విభూషితులు,స్వర్గీయ శ్రీభాష్యం విజయ సారథి సితార్ పండిట్ గుమ్మడి జనార్ధన్ ని స్వరవిరించి బిరుదం తో సన్మానించడం జరిగిందని అన్నారు.మహతత్వవేత్త దైవ స్వరూపులు సద్గురు శివానందమూర్తి జనార్ధాన్ని పండిత్ జనార్ధన్, సితార్ జనార్ధన్ అని గౌరవించడం, వరంగల్ లోని భోగేశ్వ రరాలయ నిర్వహణా బాధ్యులు సితార్ పండిట్ గుమ్మడి జనార్ధన్ ని కళాతపస్వి సంభావించడం ఆయనలోని ఘనమైన సంగీత విద్యకు పెద్దపీట వేయడం అన్నది తిరుమలేని సత్యం అని చెప్పవచ్చు అని పీవీ రావు తెలిపారు.జీవితమంతా సంగీత విద్యకే సమర్పించుకున్నారు గనుకనే వందలాది సంగీత కార్యక్రమాలను యావదాంధ్రదేశంలోనే గాకుండా దేశంలోనే అనేక పట్టణాల్లో



కూడా వందలాది సంగీత ప్రదర్శనలిచ్చి ఎన్నో గౌరవలను సితార్ పండిట్ గుమ్మడి జనార్ధన్ ని వరించాయి అని పీవీ రావు అన్నారు.వరంగల్ లోని ప్రభుత్వ విద్యారణ్య సంగీత కళాశాలలో బోధకునిగా, ప్రిన్సిపాల్ గా ఎన్నో గురుతర బాధ్యతలను



సమర్ధంగా నిర్వహించి వేలాదిమంది శిష్యులను సంగీత ప్రపంచ పౌరులుగా చేసిన ఘనులు కనుకనే ఆకాశవాణి ఆయనని గ్రేడెడ్ ఆర్టిస్ట్‌గా గుర్తించి గౌరవించారని అన్నారు.జిల్లా సాంస్కృతిక



మండలి సభ్యులుగా, తిరుమల తిరుప తి వారి ధర్మ ప్రచార పరిషత్తు కమిటీ మెంబర్‌గా బరువైన బాధ్య తలను కూడా సమర్ధ ంగా నిర్వహించడం ఆయన కీర్తి కిరీటంలో పొదిగిన మరొక మణిపూస అని పీవీ రావు కొనియాడారు.శ్రీ భాష్యం విజయ సారథి సంస్కృత కృతులకు విద్వాసులైన జనార్దన్ సంగీతా న్ని సమకూర్చి విలువైన 30 ఆడియో క్యాసెట్ల కీర్తిని చిరస్థాయిగా నిలిపే సంగీత నిధి అని అన్నారు.ఇంతటి సంగీత శిఖరాన్ని గౌరవించి మీరా సంగీతమండలి ఆధ్యర్యంలో గుమ్మడి జనార్దన్ అమృతోత్సవ సందర్భంగా మీరా సంగీత మండలి పక్షాన ఘనంగా సన్మానించారు.




## హిందుస్థాన్ గాత్రం ఎంతగానో అలరించింది







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), అక్టోబర్20:** హనుమ కొండ బాలసముద్రంలోని ఎబివిపి భవన్ లో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో మీరా సంగీత మండలి నిర్వహించిన మీరా సంగీత ఉత్సవం 2024 కార్యక్రమానికి మీరా సంగీత మండలి వ్యవస్థాపకులు పింగళి వేంకటేశ్వర రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రముఖ హిందుస్తానీ సంగీత విద్వాంసులు అనిరుద్ ఉమాకాంత్ దేశ్ పాండే ఏ గ్రేట్ కళాకారులు చంద్రపూర్ మహారాష్ట్ర వారి హిందుస్థాన్ గాత్రం ఎంతగానో అలరించింది.వీరు రాగ ముల్తాని విలంబిత కయాల్, మాజేమో హరి పండరి భజన చక్కగా పాడారు. విలంబిత్ ఏక్తాళ్,దృత్ తీన్ తాల్ ఖయాల్,రాగ్ బేహేగ్ రాగాలలో చాలా చక్కగా గానం చేశారు.వీరికి హార్మోనియం పై రాహుల్ దేశ్ పాండే తబలా ఠాకూర్ హరిజిత్ సింగ్,వాయిద్య సంగీతాన్ని అందించారు.



## దుర్గా ప్రసాద్ రావు వయోలిన్ ప్రసంగం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్20:**హనుమకొండ బాలసముద్రంలోని ఎబివిపి భవన్ లో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో మీరా సంగీత మండలి నిర్వహించిన మీరా సంగీత ఉత్సవం 2024 కార్యక్రమానికి మీరా సంగీత మండలి వ్యవస్థాపకులు పింగళి వేంకటేశ్వర రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విద్వాన్ ద్వారం దుర్గా ప్రసాద్ రావు వయోలిన్ సోదాహరణ ప్రసంగం ప్రేక్షకులను ఎంతగానో అలరించింది.వీరు వయోలిన్, వయోలాను రెండు సంగీత వాయిద్యాలను పరిచయం చేస్తూ సంగీత సాహిత్య విశేషాలను వివరిస్తూ కడు రజకంగా వారి ఉపన్యాసం జరిగింది.ఎన్నో రాగాలను వివరిస్తూ వాటిలో కీర్తనలు పాడుతూ చక్కని రాగాలాపన చేస్తూ, ఫ్యూజన్ కూడా వాయించారు.ఒక అద్భుతమైన పల్లవిని చక్కగా వాయించారు.చివరిగా సింధు భైరవిరాగంలో చక్కని కీర్తనలు వాయించారు.



# సరైన పత్రాలు లేకుంటే కఠిన చర్యలు తప్పవు

**● వాహన తనిఖీలు చేస్తున్న ఏఎస్ఐ వెంకన్న**





**తొలి అక్షరం/నరసింహ పేట, అక్టోబర్ 20:** తొర్రూర్.డి.ఎస్.పి ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో బంకు పక్కన పోలీసులు నిర్వహిస్తూ విస్తృతంగా వాహన తనిఖీలు చేస్తున్న స్థానిక ఏఎస్ఐ వెంకన్న అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయి, నాటుసారా, మద్యం వంటి అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రోడ్డు మార్గాలు, ముఖ్యమైన కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ ఎస్ ఐ వెంట పోలీస్ సిబ్బంది.విజయ్. రమేష్. యాకయ్య. రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మూసీ పునరుజ్జీవనను అడ్డుకోవాలనే బీఆర్ఎస్ నేతల రాద్ధాంతం

**● యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు చీర్ర సతీష్ గౌడ్**



**తొలి అక్షరం/నరసింహులపేట, అక్టోబర్ 20:** మూసీ పునరుజ్జీవన కార్యక్రమాన్ని అడ్డుకోవాలనే బీఆర్ఎస్ నేతలు రాద్ధాంతం చేస్తు నిర్వాసితులను రెచ్చగొడుతున్నారని మానుకోట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చీర్ర సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రములో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూమల్లన్న సాగర్, మూసీ బాధితుల వద్దకు పోదాం అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి టీ. హరీష్ రావు సవాల్ చేయడం పట్ల సతీష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న సాగర్ కు హరీష్ రావు వెళితే అక్కడి జనమే అడ్డుకున్న సంగతి మరువరాదని గుర్తుచేశారు. మేము నిర్వాసితులకు అండగా ఎప్పుడు అక్కడ ఉండే వాళ్ళమేనని, మల్లన్న సాగర్ నిర్వాసితుల పట్ల కేసీఆర్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను వారు మరిచిపోలేదన్నారు. గతంలో హుస్సేన్ సాగర్ నీళ్లు కొబ్బరి నీళ్లు చేస్తా అన్నారని ఏమైందని? హరీష్ రావును సతీష్ గౌడ్ ప్రశ్నించారు. మూసీ మీద మీకున్న అభ్యంతరం ఏంటి..? అని హరీష్ రావును ప్రశ్నించారు. ప్రభుత్వానికి మూసీ ప్రక్షాళనపై సలహాలు సూచనలు ఇవ్వకుండా.. మురికి అలాగే ఉండాలి అంటారా అని మండిపడ్డారు.బీఆరెఎస్ పదేళ్ల పాలనలో ఆ పార్టీ చెప్పిన ఎన్నికల హామీలన్ని అమలుకు నోచుకోక తెలంగాణ వనరులు కొల్లగొట్టబడ్డాయని విమర్శించారు. బీఆర్ఎస్ ఇస్తామన్న లక్ష ఉద్యోగాలు ఇవ్వలేదని, మేము పది నెల్లలో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గ్రూప్ 1 ఇప్పటికే ఓసారి వాయిదా వేశారని, ఉద్యోగాలు ఇస్తే, మూసీ ప్రక్షాళన చేస్తే కాంగ్రెస్ కు పేరొస్తుందని బీఆర్ఎస్, బీజేపీలు అడ్డుపడుతున్నాయని ఆరోపించారు.

# పిడుగుపాటుకు మహిళా మృతి

**● బచ్చోడు తండలో అలుముకున్న విషాద ఛాయలు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 20:** బచ్చోడు తండాలో కురిసిన అకాల వర్షానికి పిడుగుపడటంతో ముగ్గురు మహిళా కూలీలు అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన శనివారం సాయంత్రం తిరుమలాయపాలెం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం...మండలంలోని బచ్చోడు తండాకు చెందిన భూక్య శారద కూతురు దేవితోపాటు, ధరావత్ జీజా, మరో వ్యక్తి సరోజా మిరపతోటలో కలుపు తీస్తుండగా వర్షం రావడంతో చెట్టుకిందకు వెళ్లారు. ఈ క్రమంలో పెద్దగా ఉరిమి సమీపాన ఉన్న చెట్టుపై పిడుగు పడింది. దీంతో ముగ్గురు మహిళలు అస్వస్థకు గురికాగా చికిత్స కోసం వారిని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దేవి, జీజాఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ శారద పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ప్రభుత్వ ఆస్పత్రి నుండి ప్రవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆక్సిజన్ లెవల్స్ తక్కువగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో తుది శ్వాస విడిచింది . పోస్టుమార్టం నిమిత్త మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనతో స్థానికులతోపాటు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. శారదా భర్త శంకర్, ఇద్దరూ కూతుర్లు ఉన్నారు. భర్త శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ దర్యాప్తు చేస్తున్నారు.పిడుగుపాటుకు మృతి చెందిన రైతు కుటుంబాలను యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ స్థానికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# వాట్సాప్ మెసేజ్‌కు స్పందించి ఇనుగుర్తిలో రెండు వైకుంఠ రథాలు ఏర్పాటు చేయుటకు ముందుకొచ్చిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎస్ ఎం హుస్సేన్

**● కృతజ్ఞతలు తెలిపిన గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు**




**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 20:** శనివారం రోజు ఉదయం ఇనుగుర్తి మండలవాట్సప్ గ్రూపులో ఇనుగుర్తి గ్రామానికి వైకుంఠ రథం అవసరం దాతలు ముందుకు రావాలని కోరడం తో మెస్సేజ్ తో స్పందించి చెరొక్క రథం ఇప్పిస్తామని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎస్ ఎం హుస్సేన్ హామీ ఇచ్చారు.ఆదివారం రోజు ఉదయం వద్దిరాజు నారాయణ మెమోరియల్ పార్కులో సమావేశమైన ఇనుగుర్తి గ్రామ పెద్దలు గ్రామానికి వైకుంఠ రథం అవసరమని దాని ఏర్పాటు కోసం పార్టీలకతీతంగా గ్రామంలోని పెద్దలందరూ కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొనగా ఆ సమావేశంలో వద్దిరాజు రవిచంద్ర గారు వారి తండ్రి నారాయణ జ్ఞాపకార్థం ఒక రథం,ఎస్ఎం హుస్సేన్ తండ్రి బాబా గారి జ్ఞాపకార్థం ఒక రథం లను వారి తండ్రి వర్ధంతి జనవరిలో ఉండగా జనవరి లోపు గ్రామానికి అందిస్తామని వారి తరపున వద్దిరాజు పెద్ద వెంకన్న గారు మాటిచ్చారు. రథం అందియ్యడానికి ముందుకు వచ్చిన రవిచంద్ర గారికి ఎస్ఎం హుస్సేన్ గారికి గ్రామ పెద్దలు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వద్దిరాజు పెద్ద వెంకన్న, పింగిలి శ్రీనివాస్, చిన్నాల కట్టయ్య,బేతమళ్ళ చంద్రయ్య,కూటికంటి మధు, బొబ్బిలి మహేందర్, గండు నాగన్న,జాటోత్ రామన్న,గుజ్జునూరి బాబురావు, నవనందుల శ్రీనివాస్,కొట్టం మహేందర్ రెడ్డి,పరుపాటి రామన్న, పెద్దురి రమేష్,పోలేపల్లి వెంకటేశ్వర్లు,బూర రజినీకాంత్,వేముల శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్,మల్లేపాక రమేష్, కిరణాలు రిపోర్టర్ ఎలామాద్రి ప్రభాకర్,పప్పుల శ్రీశైలం లు పాల్గొన్నారు.

# నెక్కొండ మండల వ్యవసాయ రైతులకు అధికార ప్రభుత్వ మద్దతు ధరకై పత్తి రైతులకు సూచన




**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో సూరిపల్లి, చిన్నకోర్పోల్ అప్పలావుపేట, వెంకటాపూర్ అలంకానిపేట, పనికర గ్రామా లలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పత్తి,మరియు వరి పంటల ఉత్పత్తులను మార్కెట్లో రైతులు అమ్ముకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు గ్రామ గ్రామమున నిర్వహించడం జరిగింది.మార్కెట్‌కు తీసుకొని పోయే క్రమంలో పత్తి రైతులు కచ్చితంగా పాటించాల్సిన నియమాలు.1, ఏరిన పత్తిని బాగా ఎండబెట్టుకొని తేమశాతం కచ్చితంగా 8 %శాతం నుండి 12% ఉండే విధంగా చూసుకుని చెత్తాచెదారం లేకుండా ఉండే విధంగా చూసుకోవాలి. 2, అలాగే ఎట్టి పరిస్థితిలోనూ యూరియా, డిఏపి, ఇతర ఎరువుల యొక్క లేక ఇతర ప్లాస్టిక్ సంచులలో ఎట్టి పరిస్థితిలోనూ పత్తిని మార్కెట్ కు తీసుకుపోరాదు. పత్తిని లూజుగా మాత్రమే వాహనాల ద్వారా తీసుకొని పాత చీరలో గాని, నూలుతో తయారుచేసిన దుప్పట్లో కానీ తీసుకొని వెళ్ళాలి. పైన విధంగా నాణ్యమైన పత్తిని రైతు సోదరులు మార్కెట్ కు తీసుకెళ్లినట్లయితే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్ణయించిన మద్దతు ధర కింటాలుకు రూపాయలు 7520/- రైతులకు లభించును.ఈ కార్యక్రమంలో చిన్నకోర్పోల్ గ్రామ వ్యవసాయ రైతులు మరియు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కర్ర వెంకటరెడ్డి,ఆత్మకూరు సతీష్,గంగపురి చంద్రమౌళి, పులి, రాజు, ఆత్మకూరు ఎర్ర సారయ్య, గై,సంపత్ కుమార్, పులి రంజిత్,ఇండ్ల శ్రీనివాస్,భానోతు శ్రీకాంత్, అన్నబోయిన రాజు, చింతల వేణు గోపాల్, గ్రామ కారోబార్ పిట్టల రాజుకుమార్, కొయ్యడ ఐలయ్య మరియు నెక్కొండ మండల వ్యవసాయ అధికారి ఏ, నాగరాజు ఏ ఈ వో లు అరుణ్ కుమార్, వసంత, రఘుపతి, నవీన్ పాల్గొన్నారు.

# శ్రీ రామగిరి కళాకారులు సత్తాచాటారు...

**● ఆంధ్ర ప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో..**




**తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 20:** ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరలో నెల్లికుదురు మంండలం శ్రీరామగిరి శ్రీ వివేకానంద సాంస్కృతిక సమితి వారి జానపద కళా బృందం సత్తా చాటారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి శ్రీ వివేకానంద సాంస్కృతిక సమితికి చెందిన కవి జానపద కళాకారుడు బొమ్మిడి వినోద్ రెడ్డికి తాడేపల్లిగూడెంలో తనకిష్టమైన అల్లూరి సీతారామరాజు ఉత్తేజ కరమైన ఉల్లాసమైన ఉత్కంఠ భరితంతో డైలాగ్స్ ,స్వాతంత్ర్య స్వర భారతీయం సాహిత్య అంశాలను తన కవిత్వం ద్వారా రాగ రంజితమైన కంఠంతో ఆలపించగాశ్రీరామగిరికి చెందిన దేశ బోయిన హైమా, అనసూయ, మధ్యన లలిత సంధ్యా ,వెంకటలక్ష్మి అనిత మమత పలు రకాలైన జానపద గీతాలు ఆలపించగా శ్రీ శ్రీ కళావేదిక నిరంతర కార్యక్రమాల ప్రభంజనమైన 24 గంటల పాటు నిర్విరామంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్ కల్చరల్ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డులలో శ్రీరామగిరి కళాకారుల పేర్లను అందులో నమోదించగా తద్వారా శాలువా ప్రశాంత పత్రం శీలులతో సంస్థ బోయి భీమన్న సాఫల్య ప్రభుత్వ పురస్కార కవిత గుర్రం జాషువా కవి ప్రభుత్వ పురస్కార గాయత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నిరంతర సాహితీ కార్యక్రమంలో ప్రపంచంలోనే అతిపెద్ద సాహిత్య పరుడైన డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా ఘనమైన సత్కారం జరిగింది కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా ఘనమైన సత్కారం అందుకోవడం జరిగింది. ఈ సత్కారం అనుకోవడం పట్ల ప్రముఖ కళాకారుడు జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ కళాధర్ రాజు గ్రామస్తులు కళాకారులు అభినందించారు.



# శెభాష్ డాక్టర్ "వైష్ణవి"

**● బి.ఎల్,ఆర్, విద్యా దీవెన**

**● కైవసం చేసుకున్న వైష్ణవి..**






**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 20:** కష్టే పళే అనడానికి, కష్టపడి చదివి కన్న తల్లిదండ్రుల కళ్ళల సహకారం చేసుకొని ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ సీటు పొంది డాక్టర్ సీటు పొందిన వైష్ణవి పలువురు అభినందించారు. నెల్లికుదురు మండలం రావిరాల గ్రామానికి చెందిన స్వర్గీయ పాలెపు సాయిలు, వెంకటమ్మ ప్రథమ కుమారుడు ఏకాంతం, జ్యోతి కుమార్తె జ్యోతి వైష్ణవి నీట్లో ర్యాంకు సంపాదించి అరుంధతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ దుండిగల్ లో ఎంబిబిఎస్ సీడ్స్ సాధించింది. రాజధాని లోని తల్లిదండ్రులు రామంతపూర్ లో నివాసముంటుండగా వైష్ణవి బి ఎల్ ఆర్ విద్యా దీవెన పథకం కింద ఎంపికైంది, ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బిఎల్ఆర్ విద్యా దీవెన పథకం కింద ఎంపికైన డాక్టర్ వైష్ణవికి మొదటి సంవత్సరం ఫీజు చెక్కును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందుకోగా, ఎంబిబిఎస్ సీట్స్ సాధించిన వైష్ణవిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దూశ్శా లువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.వైష్ణవి మెడికల్ సీటు సాధించడం పట్ల గ్రామస్తులు పలువురు అభినందించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**● చిన్ననాటి జ్ఞాపకాలు**

**ఆనందోత్సవాల మధ్య సిల్వర్ జూబ్లీ...**



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 20:** కేసముద్రం మండల కేంద్రంలోని గీతాంజలి ఆశ్రమ పాఠశాల లొ1998 -99 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం కేసముద్రం మండల కేంద్రంలో బిసిఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య జరుపుకోనగా ముఖ్య అతిథులుగా కొత్త జగన్మోహన్ రెడ్డి , నిజామాబాద్ రూరల్ సిఐ పులిగిల్ల నవీన్ అందరు కలిసి 25 సంవత్సరాల సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు గరినపల్లి నరసింహస్వామి,శేఖర్, శ్రీనివాస్ రెడ్డి ,అరుణ, వెంకన్న, విద్యార్థిని విద్యార్థులు సృజన గోపాల సుమలత, జనగం జ్యోతి ,భార్గవి, రాజ్యలక్ష్మి విజయ ,కాకి మనోహర్, రవీందర్ రెడ్డి ,రామ్మోహన్ రెడ్డి, శాగంటి శ్రీనివాస్, బండారు గోపీనాథ్ గుండ గాని రమేష్ శీలం శ్రీనివాస్ సింగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ రైతు భరోసా ఎగువేతపై బిఆర్ఎస్ నిరసన

**● బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 20:** రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా, నర్సింహులపేట మండల కేంద్రంలో సోమవారం ఉదయం 11 గంటలకు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని నర్సింహులపేట బిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు జిల్లా నాయకులుబండి రమేష్ అన్నారు ఆదివారం తొలి అక్షరంతో ఆయన మాట్లాడుతూ.ఎకరానికి 15వేల రూపాయలు రైతు భరోసా అందిస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ఆదేశానుసారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండల కేంద్రంలోని వివిధ హొదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, రైతులు, సానుభూతిపరులు, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# 27న సిపిఎం మండల మహాసభలు జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 20:** అక్టోబర్ 27న పిండిప్రోలు జరిగే సిపిఎం మండల మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మండలం లో తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఈనెల 27వ తారీఖు నాడు మండల మహాసభలు నిర్వహిస్తున్నట్లు యొక్క మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వెదుళ్ల చెరువు, కేశవాపురం ,పిండిప్రోలు, తెట్టెలపాడు , దమ్మాయిగూడం, తిప్పారెడ్డిగూడెం, తదితర గ్రామాల్లో గ్రూప్ మీటింగ్ ల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున జరిగే పార్టీ మండల మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మహాసభలకు ముందుగా బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఈ యొక్క సభలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహాసభకు ముందుగా భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు అని తెలిపారు మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్, బుగ్గ వీటి సరళ ,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ ,తదితరులు హాజరవుతున్నారు. ఈ మహాసభల్లో భవిష్యత్తులో నిర్వహించబోయేటువంటి ఉద్యమ కర్తవ్యాల గురించి చర్చించి ఉద్యమాన్ని ముందు తీసుకపోవడం కోసం ప్రణాళిక రచిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ యొక్క సభలో కళాకారుల ఆటపాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు సిపిఎం మండల నాయకుడు తుళ్లూరు నాగేశ్వరావు, వెగినాటి వెంకట్రావు , రేపాకుల వెంకన్న, పద్మనాభుల సుధాకర్ గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ కాంపాటి బాబురావు , పప్పుల ప్రసాద్ ,దొడ్డ లింగస్వామి, నాగటి సురేష్ దొండేటి నిర్మలరావు, దొండేటి రామయ్య , పోట్ల వాసయ్య ,పప్పుల ఉపేందర్, రామన బోయిన రవి ,పిట్టల పాపారావు, సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు, పప్పుల చిన్న ఉపేందర్ , చామకూరి వీరన్న, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణుల నిరసన కార్యక్రమం

- రైతుల పక్షాన నిలబడిన అందరికీ కృతజ్ఞతలు
- పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ శాసనసభ సభ్యులు

**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 20:** శాసనసభ్యులుపెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా నర్సంపేట, నెక్కొండ,చెన్నారావుపేట,నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం,నిరసన కార్య క్రమాలకు పిలుపునివ్వడంతో నియోజకవర్గం అంతట బిఆర్ఎస్ శ్రేణు ల ఆధ్వర్యంలో ధర్నాను విజయవంతం చేశారని బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రకటనలు విడుదల చేయడం జరిగింది.ఈ ప్రకటనలో భాగంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ శాసనసభ సభ్యులు మాట్లాడుతూ.రైతు భరోసా పై తెలంగాణ రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం,నాడైనా నేడైనా రైతుకు రక్షణ కేసీఆర్ అని కెసిఆర్ తోనేవ్యవసాయం పండగా కాంగ్రెస్ తోరైతుకుమోసమేనని నియోజక వర్గ వ్యాప్తంగా రైతుకు అండ గా,బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణుల నిరసన గలాన్ని ఎత్తి రైతు,భరోసా ఎగగొట్టినా కాంగ్రెస్ ను రైతులు బొంద పెట్టాలి 6 గ్యారంటీల తో 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెసని,కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నేడు నిజం చేసింది అని ఎద్దేవా చేయడం జరిగింది.అంతేకాకుండావానాకాలం పంట సీజన్‌కు రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టేసి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది.కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తానని చెప్పి ఇప్పటివరకు కౌలు రైతులను గుర్తించ లేదనిరైతు కూలీలకు నెలకు 12000 ఇస్తానని మోసం చేసింది అని గుర్తు చేశారు అదేవిధంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తానని మాట తప్పింది కాంగ్రెస్ పార్టీ.ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తారని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేసే వరకు తెలంగాణ రైతులకు,మహిళలకు, యువకులకు,విద్యార్థులకు,ప్రజలకు అండగా బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది.రైతు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేడు మాట తప్పి కేవలం వడ్లకు అది కూడా సన్నవడ్లకు మాత్రమే బోనస్ చెల్లిస్తానని మరోసారి రైతులను మోసం చేసింది అని తెలియజేశారు అదేవిధంగా,అకాల వర్షాలతో పత్తి పంట పూర్తిగా నష్టపోయి దిగుబడి లేక పెట్టుబడి రాక రైతులు తీవ్ర మానసిక ఆందోళనలో జీవిస్తున్నారు రైతుల యొక్క పంటనష్టాన్నిపట్టించుకునే నాథుడు కరువైపోయిండూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కొద్దిగా చేర్చడం జరిగిందని విమర్శించారు.అలాగే కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాతే గత పది ఏళ్ల పాలనలో బ్రహ్మాండంగా వ్యవ సాయాన్ని చాలా గొప్పగా తీర్చిదిద్దిన ఘనత బి.ఆర్.ఎస్ పార్టీకే చెందుతుంది ఇవాళ ఎక్కువ విస్తీర్ణం ఉన్నటువంటి నర్సంపేట ప్రాంతంలో దాదాపు 55 వేల ఎకరాల విస్తీర్ణం గల పత్తి పంట పూర్తిగా దెబ్బతింది వారికి నష్టపరిహారానికి అర్హత ఉన్నది వ్యవసాయ శాఖ య్నొక్క నివేదిక ప్రకారం రెండు మూడు క్వింటాళ్ల కంటే ఎక్కువ నివేదిక రావడం లేదు అలాంటి రైతాంగానికి పత్తి రైతులకు నష్టపరిహారం గురించి మాట్లాడిన నాథుడే లేడు గెలిచినటువంటి ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారో వాళ్ళ పని విధానం ఏందో నిజంగా ముక్కు మీద వేలు వేసుకునే పరిస్థితి ఉన్నది విమర్శించారు అంతే కాకుండా ఈ యొక్క నిరసన కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తి చేసిన పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, క్లస్టర్ బాధ్యులు,పార్టీ ముఖ్య నాయకులందరికీ,పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.









# రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ చేస్తున్న విధానాలకు నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన






**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నెలలుగా రైతు భరోసా పై ఆశలు పెట్టుకున్న రైతాంగానికి రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి చూపింది. అని ఆరుగాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికీ రైతు భరోసా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గం.రైతు భరోసా విధి విధానాలతో రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా ఎత్తగొట్టే కుట్రలు చేస్తుంది కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు.రైతు పెట్టుబడి సాయం కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన రైతుల నెత్తిన కాంగ్రెస్ సర్కార్ పిడుగు వేశారు. అని వానాకాలం పంట సీజన్ పూర్తయ్యాక రైతు భరోసా ఇవ్వడం లేదని తేల్చి చెప్పి రైతన్నల కడుపు కొట్టారు. ఈ సందర్భంగా రైతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా నిధులను రైతు ఖాతాల్లో జమ చేయాలని లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ,సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు యువత రైతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో మృతి చెందిన మౌనిక చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీ పోరిక బలరాం నాయక్

- మౌనిక కుటుంబానికి అండగా ఉంటాము...
- వివిధ గ్రామాలలో మృతుల కుటుంబాలకు పరామర్శ...





**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 20:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోరుకొండపల్లి శివారు మేఘ్య తండాకు చెందిన లకావత్ మౌనిక (23) శనివారం మధ్యాహ్నం పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది.ఈ సమాచారం తెలుసుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ గారు ఆదివారం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి,అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.వెంటనే సంబంధిత అధికారులతో వారు ఫోన్ ద్వారా మాట్లాడి ప్రభుత్వం తరఫున తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. కాగా ఉప్పరపల్లి గ్రామంలో బోనగిరి ఎల్లమ్మ మృతి చెందగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.ఇదే గ్రామానికి చెందిన కోమటిరెడ్డి ముత్తిరెడ్డి గారు ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,టిపిసిసి సభ్యులు దశ్రు నాయక్,సీనియర్ నాయకులు బండారు దయాకర్,చిదురాల వసంత్ రావు,వేముల శ్రీనివాస్ రెడ్డి,కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి,కొరుకొండపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్,ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న,నాయకులు భూలోక్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,బానోత్ వెంకన్న,తరాల సుధాకర్,బోడ విక్కి,ఎండి.తాజొద్దిన్,అరిగే విజేందర్,పరిపూర్ణ చారి,సందీప్,మెట్టు రవీందర్ రెడ్డి,పల్స రాకేష్,బైరి రాజు,ఉపేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# హనుమాన్ దేవాలయ నిర్మాణానికి రాణా ప్రతాప్ రెడ్డి ఆర్థిక సహాయం

**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 20:** నల్లబెల్లి మండలంలోని బుచ్చిరెడ్డి పల్లె హనుమాన్ దేవాలయ నిర్మాణానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తన వంతుగా సహాయం అందించారని గ్రామస్తులు పేర్కొన్నారు.గ్రామంలో గ్రామస్థుల సహకారంతో గత సంవత్సరం హనుమాన్ దేవాలయ నిర్మాణం చేపట్టాగా ఆర్థిక సమస్యతో పూర్తి దశలో నిర్మాణం జరగలేదని ఈ విషయాన్నీ గ్రామస్తులు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకపోగ ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా 14,600 విలువ గల ఇటుకలు సుమారు 4000 విలువ గల సిమెంటు బస్తాలను ఆలయ నిర్మాణానికి ఇప్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. దీంతోపాటు ఆలయ చుట్టుపక్కల ప్రాంగణాన్ని కార్యకర్తలతో కలిసి తాను స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్ గౌడ్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల కోటి,మండలం కార్యదర్శి బొగ్గుల రవీందర్,ఈర్ల రవి,యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను,యువమోర్చ మండల అధ్యక్షులుగుగులోతుతిరుపతి,ఉపాధ్యక్షులు మైభూ, గ్రామస్తులువెంకన్న,సుమన్,గ్రామస్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టి నాయకులు సమావేశం

- పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 20:** పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మా ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ అమలు చేస్తాం అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తామని శ్రీనివాస్ నాయక్ అన్నారు. టిఆర్ఎస్ సన్నాసులు మా ప్రభుత్వపై బురదజల్లే కార్యక్రమం మొదలుపెట్టారు నేను సవాల్ చేస్తా ఉన్న పది సంవత్సరాల మీ కాలంలో ఏ ఒక్క రైతుకు లక్ష రూపాయలు రుణమాఫీ గాని, రైతుకు ఏమన్నా చేశారా అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ భారత దేశంలో ప్రజా ప్రభుత్వంలో రైతులను ఆదుకున్న ప్రభుత్వం ఉన్నదంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ టీఆర్ఎస్,బిఆర్ఎస్ నాయకులకు పని పాట లేక మళ్ళీ అమాయక ప్రజలను ఏదో మోసం చేయడానికి ధర్నాలు చేపడుతున్నారు గత పది సంవత్సరాలు పేద రైతుల గాని, పేద దళిత,హరిజన, గిరిజన, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,వర్గాలకు మీరు మీ ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ఏమైనా అందాయా అని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అవసరాలు తీర్చడానికి మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు కట్టుబడి ఉందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. మా నాయకుడు కేఆర్ నాగరాజు గారు అహర్నిశలు పేద వర్గాల కోసం పేద విద్యార్థుల కోసం అనేక రకాలుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని శ్రీనివాస్ నాయక్ అన్నారు.మా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు మేనిఫెస్టో లో పెట్టినమో ప్రజలు ఆరు గ్యారెంటీ ఇచ్చి తీరుతాం.రాబోయే రోజుల్లో కూడా మా రైతన్నలకు రెండు లక్షల లోపు రుణమాఫీ కూడా చేస్తాం,సన్న ఒడ్లకు మద్దతుగా 500 రూపాయలు బోనస్ గా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.ఇచ్చిన మాట తప్పకుండా పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సునీల్ రావు,సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్, మూడెత్తుల తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకూబ్ నాయక్,మైనార్టీ సెల్ నాయకులు,పర్వతగిరి బూత్ కన్వీనర్ పోకల శంకర్, జంగ సాంబయ్య, దారం పూర్ణచందర్, ఎస్సీ సెల్ నాయకులు బోట్ల వీరస్వామి,వెంకటేశ్వర్లు, కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్వతగిరి మండల ఉద్యమకారుల సమావేశం

**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 20:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ఉద్యమకారుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ నాయకత్వన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులు ఆకుల సాంబారావు రాష్ట్ర ఉపాధ్యక్షులు కౌడగాని రాజీలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లి యాదగిరి కార్యదర్శి గారు పాల్గొని తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన 250 గజాల ఇంటి స్థలంతో పాటు గౌరవ వేతనం ఝార?ండ్ రాష్ట్ర తరహాలా నెలకు ఉద్యమకారులకు 25 వేల రూపాయల గౌరవ వేతనం చెల్లించి ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారుల కు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఉద్యమకారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుచున్నారు ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చల్లా వెంకన్న కోశాధికారి గరుగు రాజుగారు సహాయ కార్యదర్శి హరికృష్ణ గారు ఏమండీ గబ్బర్ కత్తుల శ్రీనివాస్ నాగరాజు అబ్రపురి రాంబాబు చీమల సాంబరాజు కుమారస్వామి యాలాద్రిలు పాల్గొన్నారు.



# పర్వతగిరిలో వానకాలం రైతు భరోసా ఎగవేతపై ధర్నా చేసిన బీఆర్ఎస్ పార్టీ

**● వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు ● రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు...**





**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 20:** పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో మండల అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా,మండల, బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ వానకాలం ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఇవ్వమని ఎగవేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ నేడు మండల కేంద్రంలో నిరసన ధర్నా చేయడం జరిగిందని అన్నారు.ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి అసెంబ్లీ ఎన్నికల్లో రైతులను మోసం చేసిందని పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు ఇప్పుడు రైతు భరోసాలోనూ దగా చేస్తున్నారని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని.. రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏం మనోజ్ గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు, రైతుబంధు జిల్లా సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ రైతుబంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, కర్మిలో మోహన్ రావు, మాజీ సర్పంచులు ఆమడగాని రాజు, ఏర్పుల శ్రీనివాస్, బానోతు వెంకన్న, సంతోష్,ఈర్య నాయక్ వెంకటేశ్వర్లు, రాజు, మాజీ సొసైటీ చైర్మన్ గంధం బాలరాజు, మాధవరావు,తక్కళ్లపెల్లి సంపత్ రావు,వంశీ, గడ్డి యాకయ్య, లక్ష్మీనారాయణ,మాజీ ఉప సర్పంచులు ధర్నోజు దేవేందర్, సుర అశోక్ రైతు విభాగం అధ్యక్షుడు వెంకట్రాజం, మహిళా అధ్యక్షురాలు బరిగల విజయ, భూక్య వీరన్న,మెరుగు వెంకన్న,చిరుత విజయ్,రామలింగం, దొమ్మటి రాజు,అశోక్,రాపాక ప్రభాకర్, రాజశేఖర్, శ్రీకాంత్, అజయ్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివారమా.. ఆగలేమే....!

**● కూపన్ల మాటున ఇసుక కుమ్మేస్తాం.! ● ఇసుక తరలించ వద్దంటూ ఆయకట్టు రైతులు ఆగ్రహం.! ● ఆదివారమా ఆగలేమే అంటున్నారు ఇసుక వ్యాపారులు ● ఇంత అవినీతి జరుగుతున్న రెవిన్యూ ట్రాన్స్పోర్ట్ అధికారులు జాడ ఎక్కడ..? ● అధికారులు మాకు అండదండలు ఉన్నాయి**

**● ఇసుక దందా చేసే వాళ్ళు మాకుఎదురు లేదు**




**తొలి అక్షరం/చిన్న గూడూర్, అక్టోబర్ 20:** మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో ఇసుక దందాకి అడ్డు అదుపు లేకుండా పోతుంది ఇన్ని రోజులు రాత్రులు మాత్రమే గోప్యంగా ఈ దందా కొనసాగుతున్నప్పటికీ ఆదివారం మరొక అడుగు ముందుకేసి పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో రోజంతా ఈ దందా ని కొనసాగించారు.గతంలో విపత్కర పరిస్థితులు ఎదురై ఆకేరు నదిలో నీటి చుక్క లేకపోవడంతో ఆయకట్టు పొలాలు ఎండిపోవడం జరిగింది.ఒకపక్క రైతులు పొలాలు ఎండిపోతాయి కుర్రో అని మొత్తుకున్న మా దందా స్టైల్ ఇంతే అంటూ ఇసుక వ్యాపారులు రేచ్చిపోతున్నారు.

**కూపన్ల మాటున ఇసుక కుమ్మేస్తాం.!**

ప్రభుత్వానికి రుసుము చెల్లించి ఒకటి రెండు ట్రాక్టర్లు మాత్రమే ఇసుక రవాణా కి అనుమతి పొందినప్పటికీ ఆ ట్రాక్టర్ అనుమతిని మాటున పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో వందల ట్రిప్పుల ఇసుకను అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వాఆదయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. శని ఆదివారాల్లో కూపన్ లు లేనప్పటికీ అధికారుల పరోక్ష సహకారంతోటే ఇదంతా నడుస్తుందంటూ ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు.కూపన్లు ఉన్న ట్రాక్టర్లు తప్ప ఇతర ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాంప్ యజమానులకి నోటీసులు ఇవ్వాలని ఈ దందాకు అడ్డుకట్ట వేయాలని అలాగే పొలాలు కోతకు వచ్చేవరకు ఇసుక కూపన్లను పూర్తి గా బంద్ చేయాలని ఆయకట్టు రైతుల డిమాండ్ చేస్తున్నారు.

# రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ పార్టీ మహాధర్నా

**● వెంటనే రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాలో జమ చేయాలి ● రెండు లక్ష రుణమాఫీని ప్రతి రైతుకు వర్తింప చేయాలి**



**తొలి అక్షరం/టేకుమట్ల, అక్టోబర్20:** టేకుమట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల మేని పోస్ట్ లో రైతుబంధును పదివేలను అధికారంలోకి వస్తే పదిహేను వేలు ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి, ఈరోజు రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే రైతుల మోసం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా వర్షాకాల సీజన్ సంబంధించిన డబ్బులు రైతు ఖాతాలో వేయకుండా రైతు భరోసాను ఎగవేత వేయడం సిగ్గు చేటు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటే రైతులకు మోసం చేసే పార్టీ, కాంగ్రెస్ పార్టీ అంటే రైతు వ్యతిరేక పార్టీ, రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాళ్ళ నిజస్వరూపం ఇప్పుడు బయటపడుతుంది. టేకుమట్ల మండల బీ అర్ ఎ స్ పార్టీ పరంగా మేము డిమాండ్ చేస్తున్నాం. వెంటనే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో వేయాలి అని రైతులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి అని అన్నారు.టేకుమట్ల మండలంలోని రైతుల పక్షాన మేము నిలబడి పోరాడుతామని ఇప్పటికైనా ఎప్పుడైనా రైతు పక్షపాతి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ అంటేనే రైతు పక్ష పాత పార్టీ అని, రైతులకు మేలు చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని అన్నారు.ఈ మహా ధర్నా కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల ఉపాధ్యక్షులు బొడ్డు సదానందం, %జుఇ% ఎంపీటీసీలు, ఆది సునీత రఘు, పోతన వేణి ఐలయ్య పింగిలి వెంకటేశ్వర్లు రెడ్డి, %జుఇ% సర్పంచులు ఉద్దమారి మహేష్, పొన్నం చంద్రయ్య గౌడ్, బిలగంటి ఉమేందర్రావు, నల్లబెల్లి రవీందర్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన నాయకులు మారం లింగారెడ్డి, పెరికారి నర్సింగరావు, కొండ్రా ఓదెలు, గువ్వాడి శివ, దేశిని కోటి, గువ్వాడి లక్ష్మణ్,మహేందర్, మమ్మద్ అఫ్జల్, నిమ్మల స్వామి, మహ్మద్ అక్రమ్, దాసరపు శ్రీను, నల్లబెల్లి అన్నయ్య,నేరెళ్ల రామకృష్ణ , పసరుగొండ లక్ష్మణ్, ర్యకాల సమ్మయ్య, గుండబోయిన మొగిలి బంగారి ,మాస్కుల రాజయ్య, అబ్బా కుమార్, మేకల రాజు, చిలకని రాకేష్, గిరవీణ భాస్కర్, జంగంపల్లి సారయ్య, మేకల తిరుపతి, అబ్బేంగుల పోశాలు, సొల్లేటి నరేష్, వేమ వీరయ్య, దాసరపు నాగరాజు,కట్ల రాజేష్ మరియు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మండల రైతులు పాల్గొన్నారు.

# బ్లూ బెల్స్ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**తొలి అక్షరం/కరీంనగర్ జిల్లా ప్రతినిథి,అక్టోబర్20:** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ లో గల బ్లూ బెల్స్ పాఠశాలలో ఆదివారం లీడ్ కరిక్యులంలో భాగంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. యూకేజీ నుండి 5వ తరగతి చదువుతున్న దాదాపు 400 మంది కి పైగా విద్యార్థులు వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ చార్టులు తయారు చేశారు. ప్రతి తరగతి నుండి దాదాపు 70 కి పైగా నమూనాలు ప్రదర్శించారు. మరియు యూకేజీ నుండి 5వ తరగతి బోధించు 15 మంది ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు మాదిరిపాటం బోధించారు. నిత్యం మనం ఉపయోగించే వస్తువులు వాటి ఉపయోగాలు ఆరోగ్యకరమైన ఆహారం తినడం వల్ల కలిగే లాభాలు మరియు జంక్ ఫుడ్ తినడం వల్ల వచ్చే నష్టాలు వాటి వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు వివరించారు. గణితానికి సంబంధించి కూడికలు, తీసివేతలు, సమస్య పరిష్కార పద్ధతులు చిన్న చిన్న పరికరాలు ఉపయోగించి ఏ విధంగా చేయాలో వివరించారు. అదేవిధంగా సైన్స్ కు సంబంధించి మన శరీర భాగాలు వాటి పనితీరు శ్వాస వ్యవస్థ, రక్తప్రసరణ వ్యవస్థ, జీర్ణ వ్యవస్థల నమూనాలు తయారు చేసి వాటి పనితీరును చక్కగా అందరికీ వివరించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు హాస్పిటల్స్ పోలీస్ స్టేషన్, బస్టాండ్ రైల్వే స్టేషన్, పార్క్ వంటి నమూనాలు అందంగా తయారు చేసే వాటి గురించి తల్లిదండ్రులకు వివరించారు అదేవిధంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కూడా ప్రతి రోజు తరగతి గదిలో వివిధ రకాల నమూనాలు ఉపయోగించి ఏ విధంగా బోధిస్తారో సూక్ష్మ బోధన పద్ధతిలో తల్లిదండ్రులకు బోధించారు. ఇటువంటి వర్కింగ్ మోడల్స్ తయారు చేయడం వల్ల పిల్లలు సృజనాత్మకత పెరుగుతుందని, వాటిని చక్కగా అర్థం చేసుకుంటారని వినడం కన్నా స్వయంగా విద్యార్థులు తయారు చేసి నేర్చుకోవడం వల్ల ఎక్కువ కాలం గుర్తుంటుందని, పరిసరాల పట్ల అవగాహన పెరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి శ్రీ జంగ సునీత మనోహర్ రెడ్డి వివరించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు వివరించే విధానాన్ని చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు ఇటువంటి కార్యక్రమాల ద్వారా పిల్లలు నైపుణ్యాలు, సృజనాత్మకత అభివృద్ధి చెందుతుందని వారు చదువులో బాగా రాణిస్తారని తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను వివరించారు.ముఖ్య అతిథులుగా కే అశోక్ రెడ్డి (క్వాలిటీ కోఆర్డినేటర్), సి హెచ్ జైపాల్ రెడ్డి (డిస్టిక్ సైన్స్ ఆఫీసర్), కే ఎస్ అనంత చారి (సైన్స్ రిసోర్స్ పర్సన్. రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# తాటి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**● కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ ● ఎక్సైజ్‌శాఖ ఎస్సై తిరుపతికి వినతి పత్రం**





**తొలి అక్షరం/నర్సింహులపేట,అక్టోబర్20:** తాటి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు.ఆదివారం ఆయన మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర కలుగీత కార్మిక సంఘం నేతలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో తాటి చెట్లను తొలగించిన కందుల దామోదర్ రెడ్డి ఎలాంటి సమాచారం లేకుండా జెసిబితో తొలగించారన్నారు.తాటి చెట్లపై ఆధార పడి జీవనాధారం కొనసాగిస్తున్న గౌడ కులస్తులకు తెలవకుండా చెట్లను తొలగించడం అన్యాయమన్నారు.చెట్లు తొలగించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు డొనికెన రామన్న పటేల్ గౌడ్,మెరుగు కృష్ణ,వెంకన్న, ఏకాంబరం,శ్రీను,మార్క శేఖర్,గాడి పెల్లి వీరన్న,రవి శ్రీను,మల్లయ్య కల్లుగీత కార్మిక సంఘ నాయకులు ఉన్నారు.

# రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 20:** చెన్నరావుపేట మండలం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం ఈ సందర్భంగా చెన్నరావుపేట మండల నాయకులు మాట్లాడుతూ నెలలుగా రైతు భరోసా పై ఆశలు పెట్టుకున్న రైతాంగానికి రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి చూపింది అని ఆరుగాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికీ రైతు భరోసా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గం.రైతు భరోసా విధి విధానాలతో రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా ఎత్తగొట్టే కుట్రలు చేస్తుంది కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు.రైతు పెట్టుబడి సాయం కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన రైతుల నెత్తిన కాంగ్రెస్ సర్కార్ పిడుగు వేశారు అని వానాకాలం పంట సీజన్ పూర్తయ్యాక రైతు భరోసా ఇవ్వడం లేదని తేల్చి చెప్పి రైతన్నల కడుపు కొట్టారు అని ఈ సందర్భంగా రైతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా నిధులను రైతు ఖాతాల్లో జమ చేయాలని లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.చెన్నరావుపేట మండల నాయకులు మాజీ జెడ్పిటిసి, సొసైటీ చైర్మన్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు యువత రైతులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి మాటల్లో సబ్జెక్ట్ ఉండదు: జగదీశ్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్:అక్టోబర్ 20:** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురించి మాట్లాడకపోవడమే మంచిదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు.బీఆర్ఎస్ నేతలపై కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు ఆయన మాట్లాడిన మాటల్లో ఎలాంటి సబ్జెక్ట్ కనిపించలేదని చురక అంటించారు. హరీశ్ రావు కావొచ్చు కేటీఆర్ కావొచ్చు నేను కావొచ్చు మేం మాట్లాడిన మాటల్లో సబ్జెక్ట్ కాకుండా వేరే ఏదీ ఉండదన్నారు. తాము ఏ బూతుపదాన్ని ఉపయోగించలేదని, ఇంకేమీ వ్యక్తిగతంగా మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. కానీ మంత్రి మాట్లాడిన మాటల్లో ప్రజలకు ఉపయోగపడేది ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు.